# ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

శనివారం | 19 | ఏప్రిల్ | 2025 | పేజీలు: 4




## అక్రమంగా ఇసుక రవాణా

ఆరు ట్రాక్టర్లను సీజ్ చేసిన పోలీసులు

2



## ఓ బీసీ మేలుకో.. రాజ్యాన్ని ఏలుకో

**రాజ్యాధికార సాధన బీసీలకు అంతిమ లక్ష్యం కావాలి**

**బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్**

**ఫార్ములా 21 తో జిల్లా, పట్టణ ,మండల కమిటీల నిర్మాణం**

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 18. దేశంలో రాహుల్ గాంధీ భోదిస్తున్న సామాజిక న్యాయానికి, తెలంగాణలో అమలవుతున్న ప్రభుత్వ విధానాలకు కుంతనా లేదని, 42 శాతం పదవులు బీసీలకా అగ్రవర్ణాలకా ? పదవులు,పనులు,కాంట్రాక్టులు అన్నీ ముఖ్యమంత్రి సామాజిక వర్గానికే అని బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్ మండిపడ్డారు. గురువారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని దేవునిపల్లి లోగల మునుర్కాపు సంఘ భవనంలో బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గండి వీరేందర్ గౌడ్ నేతృత్వంలో మున్నూరు కాపు సంఘం భవనం దేవునిపల్లి కామారెడ్డి లో కాముని సుదర్శన్ నేత అధ్యక్షతన, కుమ్మరి యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని స్థాయిలలో బీసీల నాయకత్వాన్ని బలోపేతం చేసే దిశగా ముందుకు వెళ్తాం. త్వరలోనే పూర్తి స్థాయి కమిటీల నియామకం, కులగణనతో ..మిగతా 2లో

# పచ్చి ధాన్యాన్ని అమ్మడంలో మొగ్గు చూపుతున్న రైతులు!

## ప్రారంభమైన వరి కోతలు, కొనుగోలు తూకంలో జాప్యం?

**విచ్చలవిడిగా దండుకుంటున్న రైస్ మిల్లర్లు**
**నష్టాల ఊబిలోకి ఇరుక్కుపోతున్న రైతులు**
**దళారులకు అమ్ముకుంటున్న రైతులు**
**సొమ్ము చేసుకుంటున్న దళారులు....?**
**బాయిల్డ్ పేరుతో పచ్చిధాన్యాన్ని సేకరిస్తున్న వైనం..?**
**అధికారుల నిర్లక్ష్యమే దీనికి కారణమా...?**
**తరుగు పేరుతో దంచుకుంటున్నారు...!**
**అంతర్ జిల్లాల నుండి ఎగుమతులు దిగుమతులు**



### ప్రజా జ్యోతి ప్రత్యేక కథనం

రామారెడ్డి ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి) గత ఖరీఫ్ సీజన్లో పుష్కలంగా వర్షాలు కురవడం, కుంటలు చెరువులు పొంగిపొర్లాడంతో అదేవిధంగా జలాశయాలన్నీ నీటితో కళకళలాడటంతో ఆనందంతో రైతులు అత్యుత్సాహంతో అన్నదాతలు వరి సాగు పై దృష్టిని పెట్టారు. జిల్లాలో పలు మండల పరిధిలో సుమారు వేల ఎకరాలపైగా వరి సాగు చేశారు.మొట్ట మొదటగా వరినట్లు పూర్తి చేస్తారు, వరి కోతలు కూడా ముందుగానే వచ్చాయి. ప్రస్తుతం జిల్లా లో పలు మండలాలలో గత పక్షం రోజులుగా వరి కోతలు ప్రారంభమయ్యాయి. ఒకవైపు వర్షాలు, వడగండ్ల భయం, భయపెడుతున్న వాతావరణం, వెంటాడటంతో కోసిన ధాన్యాన్ని పచ్చిగా ఉండగానే దళారులకు అమ్ముకుంటున్నారు. దళారులు కూడా రైతుల అవసరాలను బట్టి ధర పెట్టడంతో అన్నదాతలు పచ్చి ధాన్యాన్ని వారి కే ..మిగతా 2లో

## కొనుగోలు కేంద్రాలు ప్రారంభం సరే..!

# తడిసిన ధాన్యం సంగతి ఎలా?

**కొనుగోలు కేంద్రాలలో తడిసిన ధాన్యం**
**రైతు కంట కన్నీరు..!**
**అకాల వర్షానికి**
**చేతికి వచ్చిన పంట నేలపాలు..!**
**కానరాని ఐకెపి సిబ్బంది..?**
**ఐకెపి ఇన్చార్జులపై మండిపాటు..!?**
**వ్యవసాయ అధికారులు ఎక్కడ...?**



రామారెడ్డి ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల కేంద్రంలో శుక్రవారం ఆయా గ్రామాలలో అకాల వర్షం కురవడంతో ఆగమవుతున్న రైతులు వారి గోడు వినే వారే కరువు. దేశానికి వెన్నెముక రైతు అనే ప్రచారం కొనసాగుతుంది. అదేవిధంగా దుక్కి దున్నే ఎద్దు బాధపడితే ఆ చేనులో పంట పండదు, రైతు కన్నీరు పెడితే దేశం బాగుపడదు అనే సామెత ను అప్పుడప్పుడు ప్రజాప్రతినిధులు, అధికారులు చెప్పే మాటలు. అదేవిధంగా కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన వారి ధాన్యం తూకం వేసి తదుపరి ..మిగతా 2లో



## కొనుగోలు కేంద్రాలు ప్రారంభం సరే..! తడిసిన ధాన్యం సంగతి ఎలా?

మొదటి పేజీ తరువాయి...

తడిసిన ధాన్యాన్ని ఏం చేయాలో రైతులకు అర్థం కాక వారి గోడు వినే వారు ఎవరు.వానకు కోత కోసి ఆరబెట్టిన ధాన్యం తడిసి ముద్దయిన తరుణంలో ఏ ఒక్క ప్రజా ప్రతినిధి గాని, అధికారులు గాని, నాయకులు రైతుల పక్షాన ఉండి రైతు మేలుకోరి రైతుల ను పరామర్శించిన దాఖలాలు ఎక్కడ..? అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి జిల్లావ్యాప్తంగా 50 శాతం వరకు కోతలు జరిగాయి. మిగతా పంట చేతికొచ్చే సమయంలో అకాల వర్షానికి కొన్నిచోట్ల నేలపాలు, మరికొన్నిచోట్ల రాలిన వరి ధాన్యం వలన రైతును శోక సముద్రంలో ముంచేత్తుతున్నది. అయినప్పటికీ అధికార యంత్రాంగం స్పందించి తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు. కోత కోయని వరి పొలాలకి కొంతమేర ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందించాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఆయా గ్రామాలలో ఐకెపి సిబ్బంది నిర్లక్ష్యం..?**

రెడ్డిపేట్ కొనుగోలు కేంద్రంలో ఐకెపి సిబ్బంది నిర్లక్ష్యం వలన తూకం వేసిన ధాన్యం లారీలో అమాలి సిబ్బందితో లోడ్ చేయలేక పక్కనే ఉన్న కూతవేటు దూరంలో రైస్ మిల్లు కు పంపలేక కాలయాపన చేయడం వలన సుమారు 250 బస్తాలు తడిసి ముద్దయ్యాయి. అని కొనుగోలు కేంద్రంలో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఈ తడిసిన ధాన్యం బస్తాలను ప్రభుత్వ స్పందించి తక్షణమే ఈ యొక్క తూకం వేసిన ధాన్యాన్ని తరలించాలని రైతులు కోరుతున్నారు.

## అక్రమంగా ఇసుక రవాణా

### ఆరు ట్రాక్టర్లను సీజ్ చేసిన పోలీసులు

నాగిరెడ్డిపేట్,ఏప్రిల్18(ప్రజాజ్యోతి): మండల పరిధిలోని గోలిలింగాల గ్రామ శివారులోని మంజీరా నదిలో నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను శుక్రవారం నాగిరెడ్డిపేట్ పోలీసులు సీజ్ చేశారు. ఎస్సై మల్లారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గోలి లింగాల గ్రామంలోని మంజీరా వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న విశ్వసనీయ సమాచారం మేరకు ఆరు ట్రాక్టర్ లను పోలీసులు పట్టుకొని సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించామని .గ్రామానికి చెందిన కోడే గంగారాం,తొంట సిద్ధి రాములు,పిట్ల సత్యనారాయణ పుట్ల సంతోష్,కాంచనపల్లి లింగంగౌడ్,పుట్ల కిష్టయ్య,లపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై మల్లారెడ్డి తెలిపారు.ప్రజలకు ఎవరికైనా ఇంటి నిర్మాణానికి ఇసుక అవసరం ఉన్నట్లయితే రెవెన్యూ అధికారుల అనుమతులు తీసుకొని ఇసుకను సరఫరా చేసుకోవాలని,అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్సై మల్లారెడ్డి తెలిపారు.

## సదాశివ నగర్‌లో కల్తీకల్లుపై అవగాహన సదస్సు



**సదాశివ నగర్ ఏప్రిల్.18 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలంలో నేడు ఉదయం 9 30 నిమిషాలకు గ్రామపంచాయతీ దగ్గర కల్తీకల్లు పై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్టు సదాశివనగర్ ఎస్సై రంజిత్ ఒక ప్రకటనలో తెలిపారు. సదాశివనగర్ ఎస్సై రంజిత్ ఆధ్వర్యంలో నిర్వహించే అవగాహనా సదస్సు కు గ్రామ ప్రజలు యువత ఈ కార్యక్రమానికి హాజరు కావాలని. సూచించారు.

# పచ్చి ధాన్యాన్ని అమ్మడంలో మొగ్గు చూపుతున్న రైతులు!

మొదటి పేజీ తరువాయి...



అమ్ముకుంటున్నారు. కోసి ఎండబెట్టి అమ్ముకునే లా ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం లో నిర్లక్ష్యం? ఈ మధ్య జిల్లా కలెక్టర్ల సమావేశంలో ఏక్కడి ధాన్యాన్ని అక్కడనే ఆపివేయాలని ప్రభుత్వ నిబంధనలు గతంలో అమలు చేశారు. ఒక జిల్లా నుండి మరో జిల్లాకు ఎలాంటి ధాన్యం కూడా సరాపారా చేయడానికి వీలులేదని జీవో జారీ చేసిన ప్రభుత్వం, నిబంధనలు తుంగలో తొక్కిన విధంగా దళారులు అంతర్ జిల్లాల నుండి ఎగుమతులు, దిగుమతులు, చేస్తూనే ఉన్నారు. రైతుల అవసరాలను బట్టి వారి ఆర్థిక పరిస్థితులు బాగోలేక అన్నదాతలు పచ్చి ధన్యాన్ని వ్యాపారస్తులకు అమ్ముకుంటున్నారు. ముందుగానే వరి కోతలు వస్తాయని తెలిసిన అధికార యంత్రాంగం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం వహించడం, తప్పని పరిస్థితుల్లో ధాన్యాన్ని వ్యాపారస్తులకే అమ్ముకుంటున్నారు. మూడు కిలోల తరుగు తీసి 70 కిలోల సంచి భర్తీతో ధాన్యాన్ని వ్యాపారస్తులు రైతుల వద్ద నుంచి కొనుగోలు చేస్తున్నారు. అదేవిధంగా అదనంగా క్వింటాల్ కు రెండు కిలోల చొప్పున రైతుకు తెలవకుండానే తరుగు పేరుతో మోసం చేస్తున్న వైనం. ఇట్టి తెరవెనుక బాయిల్డ్ రైస్ మిల్లర్ ల యాజమాన్యం ఉందనే చెప్పవచ్చు..? రైస్ మిల్లర్లు ఏదేచ్ఛగా తెచ్చిన ధాన్యాన్ని కచ్చా, పచ్చిగా , పచ్చిగా ఉందని పలు కారణాలతో రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ వారికి నచ్చిన ధరకు రేటుని నిర్ణయించి తదుపరి తరుగు పేరుతో సంచికి కిలో అదనంగా మరో కిలో ధర్మకంట పేరుతో టన్ను కు మరో 10 కిలోల చొప్పున ఏదేచగా అధికారుల అండదండలతో అందిన కాడికి దండుకునే స్థాయి-లో దిగజారుతున్న వైనం, ఈ విధంగా పచ్చిధాన్యాన్ని అమ్మే రైతుకు గిట్టుబాటు ధర ధాన్యానికి క్వింటాల్కు 1800 నుంచి 1900 ధర అందించడంతో రైతులు ఇందులో జరుగుతున్న మోసాన్ని గుర్తించలేక మోసపోతున్నాం అనే ఆలోచన లేక దళారులను నమ్మి ధాన్యాన్ని అమ్ముకుంటున్న రైతులు, ఇట్టి వ్యవహారంపై ప్రభుత్వ యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోకపోవడమే కారణం. వాస్తవానికి ప్రస్తుత పరిస్థితులలో గత కొన్ని రోజుల క్రితం ఎండల తీవ్రతతో భూగర్భ జలాలు అడుగంటడం వలన వరి కోతల ముందుగానే సాగించారు. దీనికి తోడు వాతావరణంలోని మార్పుల వలన వరిలో మెడ విరుపు, కొంకి నల్లి, అగ్గి తెగులు, కండంతొలిచు తెగులుతో వరిలో దిగుబడి పై నష్ట ప్రభావం వాటిల్లింది. ఇలాంటి గడ్డు పరిస్థితులలో రైతుల నడ్డివీరు-స్తున్న దళారులు సొమ్ము చేసుకుంటున్నారు. అనడంలో సందేహం లేదు..? ఇలాంటి నష్టాల ప్రభావం వలన ప్రస్తుత కొనుగోలు కేంద్రాలు సరైన సమయంలో ప్రారంభం కనందున తప్పని పరిస్థితులలో ప్రస్తుతం రైతులు ఇదే సరైన గిట్టుబాటు ధర అనుకోని, అన్నదాతలు ధాన్యం కొనుగోలు కేంద్రం వైపు ఎదురు చూడకుండా కోసిన ధాన్యం కోసినట్లుగానే వ్యాపారస్తులకు అమ్ముకుంటున్నారు. ఈ రబీ కాలం సీజన్లో పండించి దిగుబడి రైతులకు అంతంత మాత్రమే ఎకరాకు సుమారు 18 నుంచి 25 క్వింటాళ్ల వరకు దిగుబడి రావడంతో అన్నదాతలు ఆవేదనకు గురవుతున్నరు. ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టి కట్టుదిట్టమైన ఆంక్షలతో చర్యలు చేపడితే అన్నదాత ముఖంలో ఆనంద ఉత్సవాలు కనిపిస్థాయి. ఒక జిల్లా లోనే సుమారు 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం మార్కెట్లోకి రానున్నట్లు అధికారులు అంచన వేస్తున్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలను వినియోగించడం వలన జిల్లాలో మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని అధికారులు అంచనా వేస్తున్నారు.పక్షం రోజులపాటు ఎండలు దంచి కొట్టడం వలన 70 శాతం వరి కోతలు పూర్తయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు పై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. పాలకులు, ప్రతిపక్ష నాయకులు అందరూ ముందస్తు ఎన్నికలపై నిమగ్నమయ్యారు.అన్నదాతల గోస చూసేవారు లేకుండా పోయారు.తప్పని పరిస్థితిలో అన్నదాతలు పచ్చి దాన్యాన్ని వ్యాపారస్తులకు అమ్ముకుంటున్నారు. ఇదే అదురుగా దళారులు సొమ్ము చేసుకుంటున్నారు.ఇట్టి సందర్భాన్ని అరికట్టే విషయంపై ప్రభుత్వం పూర్తి చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు విశ్వసిస్తున్నారు.

## ఓ బీసీ మేలుకో.. రాజ్యాన్ని ఏలుకో

మొదటి పేజీ తరువాయి...

తెలంగాణాలో సామాజిక విప్లవం మొదలయ్యిందని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ప్రతిపాదిస్తున్న సామాజిక న్యాయానికి, రాష్ట్రంలో అమలు అవుతున్న సామాజిక న్యాయానికి ఏ మాత్రం పొంతనలేదని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన బీసీలకు దక్కాల్సిన 42 శాతం అవకాశాలను , 4 శాతం జనాభా ఉన్న ముఖ్యమంత్రి సామాజిక వర్గానికి చెందినవారే ఉన్నారన్నారు. ఈది ఏ విధమైన సామాజిక న్యాయమో ప్రభుత్వం తెలియజేయాల్సిన అవసరం ఉంది అన్నారు.ఇటీవల నియమించిన యూనివర్సిటీల వైస్ ఛాన్సులర్లు,లోకాయుక్త, సీఎంఓ (ముఖ్యమంత్రి) కార్యాలయ అధికారులు,కార్పొరేషన్ పదవులు, ఎమ్మెల్యే, ఎంపీల కేటాయింపులు, ఉదయపూర్ డిక్లరేషన్ ఉల్లంఘన తెలంగాణ ప్రభుత్వం కొనసాగిస్తున్న లోపభూయిష్ట విధానాలకు తార్కాణం అన్నారు. రాష్ట్రంలో కొనసాగుతున్న రాజకీయ పరిణామాలను, క్షేత్రస్థాయి స్థితిగతులను ముఖ్య నాయకులు విశ్లేషించారు. తెలంగాణ వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో నాయకత్వాన్ని బలోపేతం చేసే దిశగా ఫార్ములా 21ను అనుసరించి అన్ని కొత్త జిల్లాల్లో, నియోజక వర్గాలలో, మండలాలలో ప్రతీ యూనిట్ లో 21 మంది ముఖ్యులతో స్థానిక కమిటీలను ఏర్పాటు చేయాలని, కార్యవర్గ నిర్మాణం పూర్తయిన వెంటనే క్యాడరుకు రెండు రోజుల శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఉమ్మడి జిల్లాల పర్యటనలను విజయవంతంగా పూర్తిచేసి సంభందిత కమిటీలను ఇప్పటికే పూర్తి చేశామన్నారు. ఈ ప్రక్రియకు కొనసాగి%శీ%పుగా నూతన జిల్లాల పర్యటనను శుక్రవారం నుండి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. తథనంతరం రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్స్ లో పెద్ద ఎత్తున బీసీ నాయకుల గెలుపు దిశగా తమ భవిష్యత్ కార్యాచరణను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వైద్య రాజగోపాల్ ,రాష్ట్ర మహిళా సభ్యురాలు జంగోని స్వరూప ,ఉత్తర తెలంగాణ ఇన్చార్జి బుర్ర కుమార్ గౌడ్, మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొడుపు గంటి శ్రీధర్, బీసీ రాజ్యాధికార సమితి కామారెడ్డి జిల్లా ఇన్చార్జి సూర్య మల్లేశ్, కామారెడ్డి జిల్లా బీసీ నాయకులు చింతల శంకర్, జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జి రాజేందర్,జుక్కల్ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇన్చార్జి అశోక్ రాజ్, కో ఇన్చార్జి శ్రీనివాస్ యాదవ్, వివిధ మండల నాయకులు అంబాదాస్ , నవీన్,హరినాథ్ ఆర్య, శ్రీనివాస్, మంజుల, లక్ష్మీ, బీసీ యూత్ నాయకులు శ్రావణ్ కుమార్ గౌడ్, మహేష్, అరవింద్,యువకులు ,తదితర నాయకులు పాల్గొన్నారు.





## రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ మృతి

**ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది ఏప్రిల్ 18** రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ మృతి చెందిన ఘటన సిద్దాపూర్ గ్రామ శివారులో జరిగినట్టు పిట్లం ఎస్సై రాజు తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాలు ప్రకారం... కామారెడ్డి జిల్లా పిట్లం పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ విధులు నిర్వహిస్తున్న బుచ్చయ్య చారి గురువారం తన విధులు ముగించుకొని పిట్లం నుండి బాన్సువాడ వెళ్తున్నాడు. ఈ క్రమంలో అందజా రాత్రి 11 గంటల సమయంలో పిట్ల%శీ% మండలంలోని సిద్ధాపూర్ గ్రామ శివారులోని గల చెరువు కట్ట వద్ద రోడ్డు పక్కన గల ఈత చెట్టును ఢీ కొట్టి చాతికి, తలకు బలమైన గాయాలు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై రాజు తెలిపారు. బుచ్చయ్య మరణంతో తన కుటుంబ సభ్యుల రోదనలు మిన్నటాయి.

# మోడల్ పరీక్షలు విద్యార్థులకు ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తాయి




**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** మోడల్ పరీక్షలు రాయడం వల్ల విద్యార్థులకు పరీక్షల పట్ల ఒక అవగాహన వస్తుందని అదే విధంగా ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తాయన ఎస్ఆర్ విద్యాసంస్థల నిజామాబాద్ జోనల్ ఇన్చార్జ్ శ్రీకాంత్ అన్నారు. ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా కౌన్సిల్ అధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా 6 సెంటర్ లు 900 మంది విద్యార్థులు కు నిర్వహించిన మోడల్ ఎప్ సెట్ – నీట్ పరీక్ష పత్రాన్ని కంటేశ్వర్ లోని ఎస్ఆర్ (ఎంఎస్ఆర్) క్యాంపస్ లో శుక్రవారం ఎస్ఆర్ నిజామాబాద్ జోనల్ ఇంచార్జ్ శ్రీకాంత్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహించే ఎఫ్ సెట్ పరీక్షలో విద్యార్థులు ఎటువంటి భయాందోళనకు గురికాకుండా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి మోడల్ ఎఫ్ సెట్ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ నిర్వహించే పరీక్షలు తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు విద్యార్థులకు సమయం వృధా కాకుండా పరీక్ష ఎలా రాయాలా అనేది కూడా చాలా ఉపయోగమని వీటన్నిటికైనా ఒక అవగాహన కల్పించేందుకు ఏఐఎస్ఎఫ్ ఏర్పాటు చేసిన మోడల్ ఎంసెట్ ఎంతో ఉపయోగమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకుడు సుధాకర్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అంజలి,రఘురాం,ఎస్ఆర్ కాలేజ్ ప్రిన్సిపల్ మహిపాల్ రెడ్డి,ఏఐఎస్ఎఫ్ నాయకులు కుషాల్, వంశీ ,కార్తీక్ ,శిరీష ,నరేష్,శివాజీ తదితరులు పాల్గొన్నారు.



## గోనెసంచుల కోసం రైతుల ఎదురుచూపులు

**పట్టించుకోని అధికారులు.**
**కొనుగోలు కేంద్రాల సిబ్బంది నిర్లక్ష్యం.**
**రైతుల ఆందోళన.**

**రెంజల్, ఏప్రిల్ 18(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండల కేంద్రంలోని సాటాపూర్ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి రోజులు గడుస్తున్న సరిపడ గోనెసంచులు మాత్రం అందుబాటులో లేవని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్న కొన్ని గొనే సంచులు మాత్రం పెద్ద రైతుల చెంతకు చేరుతున్నాయని చిన్న సన్న కారు రైతులను పట్టించుకునే నాధుడే లేడని రైతులు ఆగ్రహం చేస్తున్నారు. ఇప్పటికైనా కొనుగోలు కేంద్రాల సిబ్బంది అధికారులు దీనిపై దృష్టి సారించి రైతులకు తగిన పరిష్కారం చేయాలని రైతులు వాపోతున్నారు.



## ఐ.డీ.ఓ.సీ (కలెక్టరేట్)లో కంట్రోల్ రూం ఏర్పాటు

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్, ఏప్రిల్ 18 : జిల్లాలో ప్రస్తుత వేసవిలో ఎక్కడైనా తాగునీటి సమస్య తలెత్తినా, ధాన్యం అమ్మకాలలో రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బందులు నెలకొని ఉంటే, వారు ఫిర్యాదులు చేసేందుకు వీలుగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా పాలనాధికారి రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 6644 కు ఫోన్ చేసి సమస్యలు తెలుపవచ్చని అన్నారు. కంట్రోల్ రూమ్ కార్యాలయాల పని దినాలలో ప్రతి రోజు ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు అందుబాటులో ఉంటుందని, నిర్ణీత వేళల్లో టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి ధాన్యం అమ్మకాలు, తాగునీటి సరఫరాలో ఏమైనా సమస్యలు ఉంటే తెలుపవచ్చని సూచించారు. వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి తక్షణమే వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లేందుకు వీలుగా కంట్రోల్ రూమ్ లో ప్రత్యేకంగా సిబ్బందిని నియమించామని అన్నారు.అదేవిధంగా, తాగునీటి సమస్య ఉన్నట్లయితే సెల్ నెంబర్ : 7382844951 కు, ధాన్యం అమ్మకాలలో ఇబ్బందులు ఉంటే సెల్ నెంబర్ : 7382844769 కు వాట్సాప్ ద్వారా సమాచారం అందించవచ్చని కలెక్టర్ సూచించారు. idocnizamabad @gmail.comకు మెయిల్ ద్వారా కూడా సమాచారం తెలియజేయవచ్చని అన్నారు. జిల్లా ప్రజలు, రైతుల సౌకర్యార్థం నెలకొల్పిన కంట్రోల్ రూమ్ సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.




## నగరంలో భారీ చోరి

**13 తులాల బంగారం 40 తులాల వెండి అపహరణ**

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి :** నగరంలోని ఆరవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ చోరీ జరిగింది. ఈ సంఘటన శుక్రవారం ఉదయం వెలుగు చూసింది. వివరాల్లోకి వెళ్తే.. మిస్బావుల్ రెహ్మాన్ అనే వ్యక్తి కుటుంబ సమేతంగా హైదరాబాద్ వెళ్లగా గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళాలు పగలగొట్టి చోరీకి పాల్పడ్డారు. పడక గదిలో ఉన్న బీరువాను ధ్వంసం చేసి అందులోని 13 తులాల బంగారం, 40 తులాల వెండితోపాటు నగదును ఎత్తుకెళ్లారు. ఈ చోరీ గురువారం రాత్రి జరిగి ఉంటుందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. శుక్రవారం ఉదయం మిస్బాహుల్ రెహమాన్ కొడుకు ఇంటికి వచ్చేసరికి గేట్ తాళం వేసింది వేసినట్టు ఉండగా ఇంటి తాళం పగలగొట్టి చోరీకి పాల్పడినట్టు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకొని విచారణ చేపట్టారు. పోలీసులు క్లూస్ టీం ద్వారా ఆనవాళ్ళు, వేలిముద్రలు సేకరించారు.

## లక్కంపల్లిలో హనుమాన్ విగ్రహం ప్రతిష్ఠాపన

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నందిపేట మండలం లక్కంపల్లి గ్రామంలో లో భారీ హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన జరిగింది. ఈ కార్యక్రమంలో భూదాత, విగ్రహ దాత, అన్నదాత అయినటువంటి ప్రసాద్ రావు, శ్రీనివాసరావు , వెంకటేశ్వరరావు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు





## మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

**ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి**

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, పూలే, అంబేడ్కర్ ఆశయాలు అమలు జరపడం కోసమే ఐద్వా నడుం బిగించిందని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు. శుక్రవారం ఐద్వా రాష్ట్ర బస్సు జాత నిజామాబాద్ లోని సిపిఎం కార్యాలయంకు చేరుకుంది. ఈ సందర్భంగా ఐద్వా నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి మాట్లాడుతూ ఈ బస్సు జాత ముఖ్య ఉద్దేశం మహిళలపై హింసను అరికట్టాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, విద్యా, వైద్యం ఉద్యోగం అందించాలని, ఉచిత పథకాలు పెట్టకుండా అర్హులైన వారికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. అర్హులైన నిరుపేదలకు రేషన్ కార్డులు, పెన్షన్లు, తినడానికి తిండి, ఉండడానికి ఇల్లు చేతి నిండా పని కల్పించి మహిళలకు నిరుపేదలకు ఆర్థికంగా మెరుగు పడే విధంగ ప్రభుత్వాలు పని చేయాలన్నారు. లేదంటే దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి హక్కుల కోసం ప్రత్యేక పోరాటాలు చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ బస్సు జాతాలో రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆశలత, రాష్ట్ర కమిటీ సభ్యురాలు సాయిలీల, జిల్లా కార్యదర్శి సుజాత, జిల్లా అధ్యక్షురాలు అనిత, జిల్లా కమిటీ సభ్యులు రజియా, మాధవి, కళావతి, స్వప్నతదితరులు పాల్గొన్నారు.

# ఆడవారిని ఇబ్బంది పెడుతున్న ఆర్టీసీ ప్రస్తుత, రిటైర్డ్ ఉద్యోగులు

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 17.** తన భర్త మృతి చెందడంతో తన భర్త నడిపిస్తున్న హెూటల్ నడిపించుకుంటున్న మహిళలను ఆర్టీసీ ప్రస్తుత ఉద్యోగులు రిటైర్డ్ ఉద్యోగులు ఇబ్బంది పెడుతున్నారని శుక్రవారం విలేకరులకు తెలిపారు.కామారెడ్డి బస్టాండ్ ముందు టి హెూటల్ నడిపించుకుంటున్న మహిళా యజమాని పైన దాడికి పాల్పడుతున్న కొంతమంది ఆర్టీసీ డ్రైవర్ కృష్ణమూర్తి, గిరి,రిటైర్డ్ ఉద్యోగులు, కామారెడ్డి బస్టాండ్ ముందు గత 40 సంవత్సరాలుగా మామిండ్ల పోచయ్య, మణెమ్మ హెూటల్ నడిపించుకుంటున్న జీవనం కొనసాగిస్తున్నారనీ మామిండ్ల మణెమ్మ కూతురు లక్ష్మీ పైన కొంతమంది యూనియన్ల పేరు చెప్పుకొని హెూటల్ నడిపించనీయకుండా అడ్డుకుంటున్నారని,డబ్బులు ఇస్తేనే హెూటల్ నడిపియానిస్తాని, లేకపోతే నడిపియకుండా చేస్తామని అంటున్నారని. మహిళలు అని చూడకుండా తమ పైకి దౌర్జన్యానికి పాల్పడుతున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మాకు కోర్టు స్టే ఆర్డర్ ఉందని, కోర్టు స్టే ను కూడా లెక్కచేయకుండా దౌర్జన్యంగా మా హెూటల్ నడిపించనీయకుండా అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత 40 సంవత్సరాలుగా మా నాన్న పోచయ్య, అమ్మ మనేమ్మ మేము కలిసి టీ హెూటల్ నడిపించుకుంటున్నామని , కావాలని కొంతమంది ఆర్టీసీ డ్రైవర్ కృష్ణమూర్తి,గిరి రిటైర్డ్ ఉద్యోగులు రామచందర్,,వెంకట్ గౌడ్, రాములు, పూల నారాయణ, మమ్ములను ఇబ్బందులకు గురి చేస్తున్నారని,మా హెూటల్ నడిపించుకుంటూ బతుకుదాం అనుకుంటే,పోలీసులతో అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 40



సంవత్సరాలుగా బస్టాండ్ ముందు టీ హెూటల్ నడిపించుకుంటూ జీవనం కొనసాగిస్తున్నామని దయచేసి అధికారులు సహకరించి మాకు న్యాయం చేయగలరని కోరుతున్నాము అన్నారు. ఆడవారి పైన దాడికి ప్రయత్నం చేయాలని చూస్తున్నారని, మేము కోర్టు నుండి స్టే తెచ్చుకోవడం జరిగిందని, నీ దగ్గర ఏమైనా ఆధారాలు ఉంటే మీరు కూడా కోర్టు నుండి స్టే తెచ్చుకోవచ్చు కదా అలా చేయకుండా మమ్ములను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మహిళలకు పేర్కొంటున్నారు.



## పెద్దమ్మ కళ్యాణ మహెూత్సవం

**రామారెడ్డి ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని రెడ్డి పేట గ్రామంలో పెద్దమ్మ కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా ఆ సంఘం సభ్యులు నిర్వహించారు. ముదిరాజ్ ల కుల దైవం, ఇంటి విలవేల్పు పెద్దమ్మ కళ్యాణోత్సవంలో శుక్రవారం జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి కాంగ్రెస్ పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు తీర్చుకున్నారు. ముదిరాజ్ కుల పెద్దలు, చంద్రకాంత్ రెడ్డి తో పాటు, కాంగ్రెస్ రాష్ట్ర యూత్ నాయకులు ఇలియాస్ తోపాటు మాజీ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డికి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మద్దికుంట నర్సగౌడ్, కోలకాని ప్రసాద్, నాయిని నర్సింలు, విట్టల్ నాయక్, దన్ సింగ్, కుమ్మరి శంకర్, తిరుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**బీర్కూర్ ప్రజా జ్యోతి ఆర్ సి బాన్సువాడ ఏప్రిల్ 18** బీర్కూర్ మండల కేంద్రానికి చెందిన గాండ్ల సౌభాగ్య రేఖ అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందారు. స్థానిక నాయకులు బీర్కూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యామ రాములు చేతుల మీదుగా శుక్రవారం రూ. 60 వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సందీప్ పటేల్, మియాపురం శశికాంత్, లాయక్, మన్నన్, కొరిమె రఘు, కృష్ణ, రషీద్ తదితరులు పాల్గొన్నారు.



## జీవన్ రెడ్డిపై ఫైర్ అయిన బీర్కూర్ కాంగ్రెస్ నాయకులు

**బీర్కూర్ ప్రజా జ్యోతి ఆర్ సి బాన్సువాడ ఏప్రిల్ 18** రాజతోత్సవ సన్నాహక సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, పోచారం శ్రీనివాస్ రెడ్డి పై చేసిన అనుచిత వాక్యాలను ఖండించిన బీర్కూర్ కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా మియాపురం శశికాంత్ మాట్లాడుతూ ఖబర్దార్ జీవన్ రెడ్డి ఒకసారి నీ చరిత్ర వెనక్కి తిరిగి చూసుకో , మా నాయకుడు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి పై అను చిత వ్యాఖ్యలు చేస్తే తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యామా రాములు, మాజీ ఎంపిటిసి సందీప్ పటేల్, మాజీ ఎంపీపీ గాడ్ల రఘు, ఆవారి గంగారం , ఆరిఫ్ ,రాజు, లయక్ పటేల్, కోరి మే రఘు తదితరులు పాల్గొన్నారు.



## అలరించిన కుస్తీ పోటీలు భారీగా తరలివచ్చిన ప్రజలు

**బాన్సువాడ ప్రజా జ్యోతి ఆర్ సి ఏప్రిల్ 18** బాన్సువాడ పట్టణ కేంద్రంలో శ్రీ బేతాళ స్వామి ఆలయ కమిటీ అధ్వర్యంలో నిర్వహించిన కుస్తీ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి కుస్తీ పోటీలలో భాగంగా మొదటి బహుమతి మద్నూర్ మండలం అంతాపుర్ గ్రామానికి చెందిన గంగారాం కు 11000/- రూపాయల నగదు బహుమతిని బహుకరించినా పోచారం ఈ కుస్తీ పోటీల్లో బాన్సువాడ మండల నాయకులు, చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు, ప్రజా ప్రతినిదులు,కుస్తీ పోటీదారులు పాల్గోన్నారు.



## మాజీ జెడ్పిటిసికి ఘన సన్మానం

**మాజీ జెడ్పిటిసి నారెడ్డి మోహన్ రెడ్డి**

**రామారెడ్డి ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల మాజీ జడ్పిటిసి, మాజీ కాంగ్రెస్ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారే రెడ్డి మోహన్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ తరఫున బాన్సువాడ నియోజకవర్గం నసరుల్లాబాద్ మండలంలో నిర్వహిస్తున్న జై భీమ్, జై బాబు, జై సంవిధాన్ కార్యక్రమాల ఇన్చార్జి బాధ్యతలు అప్పగించినందుకు రామారెడ్డి కాంగ్రెస్ మండల నాయకులు శుక్రవారం ఘనంగా సన్మానం చేయడం జరిగింది.

## కోనేరు నిర్మాణానికి భూమి పూజ



**మాచారెడ్డి ప్రజాజ్యోతి ఏప్రిల్ 18.** శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం చుక్కాపూర్ లో పుష్కరిణి కోనేరు నిర్మాణానికి శు క్రవారం ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ శనిగరం కమలాకర్ రెడ్డి కార్యనిర్వాహణాధికారి శ్రీధర్ రావు మరియు కమిటీ సభ్యులు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు చైర్మన్ మాట్లాడుతూ పుష్కరిణి నిర్మాణానికి భక్తులు తమ వంతు సహాయముగా విరాళాలు అందజేయాలని కోరారు. అనంతరం వచ్చే నెలలో జరుగు వార్షిక బ్రహ్మోత్సవాల పత్రికలు మరియు వాల్పోస్టర్లు ఆవిష్కరించారు. ఇట్టి కార్యక్రమంలో చైర్మన్ కమలాకర్ రెడ్డి ఈవో శ్రీధర్ రావు కమిటీ సభ్యులు ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

**బిఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు జంగం లింగం**



**రామారెడ్డి ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలో కురిసిన అకాల వర్షం తో పంటలతో పాటు కొనుగోలు కేంద్రంలో ధాన్యం తూకం వేయడానికి తెచ్చిన రైతుల ధాన్యం తడిసిపోవడంతో తడిసిపోయిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జంగం లింగం అన్నారు. శుక్రవారం రామారెడ్డి మండల పరిధిలో గల ఆయా గ్రామాలలో అకాల వర్షంతో దెబ్బతిన్న వరి పంటలను పండించిన రైతులను ఆదుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు చేతికందే దశలో అకాల వర్షంతో వరి పంటలు పాక్షికంగా దెబ్బతిన్నాయి. అదేవిధంగా వడ్లు రాలడం జరిగింది.వారికి ప్రభుత్వం అండగా నిలిచి ఆర్థికంగా రైతులు ఇబ్బందులకు గురికాకుండా పరిహారం అందించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అదేవిధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని తూకం వేసిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం తరలించే బాధ్యత త్వరగా తీసుకోవాలన్నారు. అనంతరం రైతులు ధైర్యంగా ఉండాలని తెలిపారు.